రైతు బలం... దేశం బలం

ఆదిత్య

వ్యవసాయ ప్రత్యేకర (టీ మీడియా అనుబంధం)

T MEDIA

తేదీ : 04 నవంబర్ 2026
బుధవారం

ఇంటి మేడపై కుంకుమ పువ్వు సాగు

ఏఐతో అద్భుత విజయం!



- కేరళలోని త్రిస్వార్‌కు చెందిన జేమ్సే కప్పాని 20 ఏళ్లు సౌదీ అరేబియాలో మిలిటరీ విభాగంలో పనిచేశారు. 2022లో స్వదేశానికి తిరిగి వచ్చిన ఆయన కుంకుమ పువ్వు సాగు వ్యాపారం మెదట్టారు. జమ్ము కశ్మీర్‌లోని పాంపోర్‌లో కుంకుమ పూల సాగును చూసి, అదే ఆయనకు ప్రేరణగా మారింది.

మొదట విఫలం.. ఆ తర్వాత ఏఐ సాయంతో విజయం

- కశ్మీర్ నుంచి కుంకుమ పువ్వు దుంపలు (Corms) తెచ్చుకుని సాగు చేశారు. సాగు పద్ధతులపై అవగాహన లేక తొలి ప్రయత్నం విఫలమైంది. ఉష్ణోగ్రత, తేమ, వెలుతురుపై పరిశోధన చేసి, 2025లో త్రిస్వార్‌లోని తన ఇంటి పైకప్పుపై 150 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేక సాగు గదిని ఏర్పాటు చేశారు.

ఏఐతో ఉష్ణోగ్రత, తేమ నియంత్రణ

- జేమ్సే తన కుమారులతో కలిసి ఏఐ ఆధారిత ఆటోమేటెడ్ వ్యవస్థను రూపొందించారు. చిల్లర్, గ్లో లైట్లు, మ్యామిడిఫైయర్లు, డీమ్యామిడిఫైయర్లతో ఉష్ణోగ్రత, తేమ, వెలుతురును నియంత్రిస్తున్నారు. ఏరోపోనిక్స్ విధానంలో మొక్కల వేర్లకు నీరు, పోషకాలను తుంపర్ల రూపంలో అందిస్తున్నారు.



తొలి పంటలో 400 గ్రాముల కుంకుమ పువ్వు

- సాంపోర్ నుంచి 150 కిలోల దుంపలను (Corms) కొనుగోలు చేసి, 180 నిలువు ట్రేలలో నాటారు. తొలి పంటగా 400 గ్రాముల కుంకుమ పువ్వు లభించింది. స్వంత బ్రాండ్ పేరుతో గ్రాముకు రూ.650 చొపున విక్రయించారు. 2026లో మరో సాగుతో 500 గ్రాముల పంట వస్తుందది ఆశిస్తున్నారు.



జీరో-ఎనర్జీ తో తాజాతాజాగా కూరగాయలు, పండ్లు

రైతులకు ఎంతో మేలు చేసే 'జీరో-ఎనర్జీ కూలింగ్ ఛాంబర్'



- సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని డీడీఎస్-కృవి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన దేశీ సాంకేతికత.
- విద్యుత్తు అవసరం లేకుండానే కూరగాయలు, పండ్లను సహజ పద్ధతిలో తాజాగా ఉంచుతుంది.
- ఇటుకలు, ఇసుక, నీటితో సులభంగా నిర్మించవచ్చు.
- భారతీయ పరిశోధనా మండలి (ఐసీఎఆర్) గుర్తింపు పొందిన సాంకేతికత.

విద్యుత్తు అవసరం లేకుండా తాజాగా

జీరో-ఎనర్జీ కూలింగ్ ఛాంబర్ అనేది విద్యుత్తు లేకుండానే కూరగాయలు, పండ్లను సహజ పద్ధతిలో తాజాగా ఉంచే అద్భుతమైన సాంకేతికత. ఇది గ్రామీణ రైతులకు చాలా ఉపయోగకరం.



కిలో రూ.300 దాటిన సీతాఫలం ధరలు



తగ్గిన దిగుబడి

- వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో ఈసారి సీతాఫలాల దిగుబడి వారిగా తగ్గింది. పూత ఎండిపోవడం, ఫలాలు రాలిపోవడంతో మార్కెట్‌కు పండ్ల రాక తగ్గింది.

నీళ్లు లేక బీడువారిన ఎకరాలు

- గతంలో రోజుకు 150 మెట్రిక్ టన్నుల వరకు పండ్లు వచ్చేవి. ఇప్పుడు కేవలం 80 టన్నుల లోపే వస్తున్నాయి. మొత్తం 30,000 టన్నుల వ్యాపారం జరిగే చోట, ఈసారి కేవలం 12,000 టన్నుల దిగుబడి మాత్రమే వస్తుందనే అంచనా.

సామాన్యులకు అందని ధరలు

- మార్కెట్‌లో చిన్న పండ్లయినా రూ.50కి మూడేసి, కిలో ధర రూ.200 నుంచి రూ.300 వరకు పలుకుతోంది. దీపావళి సమయం దగ్గరపడుతున్నా సరిపడా సరుకు రాకపోవడంతో ప్రజలు నిరాశలో ఉన్నారు.